బుధవారం, తెలంగాణ
17 సెప్టెంబర్ 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## సమాచార హక్కు చట్టాన్ని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి

### రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి




**సిద్దిపేట ప్రతినిధి నినాదం :**కలెక్టరేట్ కార్యాలయం సమాచార హక్కు చట్టం-2005 పై పిఐఓ లకు మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస రావు, అయోధ్య రెడ్డి, మెహసిన పర్వీన్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి,పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) గరీమ అగ్రవాల్ లతో కలిసి పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లాలో సమాచార హక్కు చట్టం ద్వారా తక్కువ దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, ఇదే విధంగా కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 17000 దరఖాస్తులను పరిష్కరించి జిరో గా చేయాలని జిల్లాలో పర్యటిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 1 లక్ష 50 వేల మంది రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడుగుతున్నారని తెలిపారు. దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని హార్డ్, సాఫ్ట్ కాపీ లేదా నేరుగా చూడడం ద్వారా పొందవచ్చని, తెల్ల రేషన్ కార్డ్ దారుడు ఉచితంగా సమాచారాన్ని పొందగలరని, ఇతరులు 10 రూపాయల కోర్ట్ ఫీ ద్వారా సమాచారాని చెల్లించి సంచారం పొందవచ్చు అని అన్నారు.

4(1 బి) ప్రకారం పౌర సేవలు ఏ సమయంలో అందించాలి, అధికారుల వివరాలను తెలిపే సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని, జిల్లా సమాచారాన్ని చట్టం ద్వారా పొందే హక్కు కలిగి ఉందని, వెబ్ సైట్లో చట్టానికి సంబంధించిన సంపూర్ణ సమాచారం అందుబాటులో ఉంటుందని. 6(1) క్రింద దరఖాస్తు దారుడు కోరిన సమాచారం అందించాలని, ప్రతి కార్యాలయంలో పి ఐ ఓ, ఏ పి ఐ ఓ లు దరఖాస్తులు స్వీకరించి సమాచారం అందించాలని, పబ్లిక్ అడిగిన సంచారం అందించాలని, వైట్ రేషన్ కార్డు గ్రామ సమాచారం అందిగునప్పుడు సున్నా, మండల సమాచారం అడిగినప్పుడు 5 రూపాయలు చెల్లించ వచ్చని తెలిపారు.

ఆర్టిఐ చట్టంపై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని లక్ష్యంగా ఆర్టిఐ కమిషన్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు , బాధ్యతలు చట్టపరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. పిఐఓ ఇచ్చిన సమాచారం సంతృప్తి చెందని పక్షంలో ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ సంప్రదించేలా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం చట్టంపై పిఐఓ,ఏపిఐ లకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచేందుకు సమాచార హక్కు చట్టం 2005 చాలా దోహదం చేస్తుందని రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో పిఐఓ లకు ఆర్టిఐ చట్టంపై కల్పిస్తున్న ఈ అవగాహన కార్యక్రమం చాలా ముఖ్యమైనదని జిల్లాలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు రాష్ట్రసమాచార కమిషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఆర్టిఐ చట్టంపై ప్రతిఒక్క అధికారి పూర్తి అవగాహన పెంపొందించుకొని ఆర్టిఐ మార్గదర్శకాల ప్రకారం అధికారులు స్పందించి దరఖాస్తుదారుకు పారదర్శకంగా సమాచారాన్ని అందించాలని అన్నారు. ఈరోజు జిల్లాలో పెండింగ్ లో గల 170 ఆర్.టి.ఐ ఆప్పీల్ కేసులను కలెక్టరేట్ లో రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ ప్రత్యేకంగా హియరింగ్ నిర్వహించి పరిష్కరించనున్నదని తెలిపారు. జిల్లాలో ఆర్టిఐ దరఖాస్తులు పెండింగ్ లే కుండా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని తెలిపారు.సమాచార హక్కు చట్టం కమిషనర్ ఇవి శ్రీనివాస్, అయోధ్య రెడ్డి, మొహసీనా పర్వీన్, దేశాల భూపాల్ లు మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం ప్రజల్లో తీసుకుని వెళ్లేందుకు వారదులుగా ప్రభుత్వ అధికారులు సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టంపై సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలని అన్నారు. 2005 లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా,ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం సెక్షన్ 21,22 ప్రకారం ఆర్టిఐ కమిషన్ చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు. 2 సంవత్సరాల పైగా ఆర్టిఐ కమిషన్ లేని కారణంగా సుమారు 17 000 పైగా కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమిషన్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తగు వేగవంతమైన చర్యలు తీసు కుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలు లో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోస్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరిల్లపోతాయన్నారు. ప్రపంచంలో భారతదేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలన్నారు.మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. సెక్షన్ 81(%ం%) ప్రకారం వ్యక్తిగత సమాచారం మాత్రమే ఇవ్వవద్దని, దీనిని దుర్వినియోగం చేయవద్దని అన్నారు. మన దేశంలో తెలం గాణ రాష్ట్రం సమాచార హక్కుచట్టంఅమలులో మొదటి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా సమాచార అధికారు లకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం సమాచార హక్కు చట్టం సంబంధించి జిల్లా లో పెండింగ్ ఉన్న 170 కేసులను కమిషన్ సభ్యులు జిల్లా సమీకృత కార్యాలయ భవనంలో పరిశీలించి పరిష్కరించారు.కార్యక్రమంలో ఆర్డీవోలు, ఏసీపీలు, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఫస్ట్ అప్పిలేట్ అధికారులు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి తాహసిల్దార్ కలిసిన అంతటి బ్రదర్స్.



సుల్తానాబాద్, సెప్టెంబర్ 16 (నినాదం): ఇటీవల ఇన్చార్జ్ తహసీల్దార్ గా బాధ్యతలు స్వీక రించిన రాకేష్ రెడ్డిని మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం లో అంతటి బ్రదర్స్ అంతటి సాగర్ గౌడ్, అంతటి అభినవ్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు చిన్నకల్వల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు ఏరుకొండ రమేష్ గౌడ్ ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి



**కీసర, సెప్టెంబర్ 16, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధి గోధుమకుంట హెవెన్ డౌన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు పిలుపుమేరకు కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి, గోధుమకుంట ఎక్స్ ఎంపిటిసి కిరణ్ జ్యోతి, ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చీరకుమార్, మాజీ వార్డ్ మెంబర్ చీర శేఖర్, ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్, జనరల్ సెక్రెటరీ వీరయ్య, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## 17న మండల స్థాయి క్రీడా పోటీలు...




**మహాముత్తారం, సెప్టెంబర్ 16(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల స్థాయి 69వ పాఠశాల క్రీడా సమాఖ్య అండర్-14. అండర్- 17 బాల బాలికల క్రీడా పోటీలు ఈనెల 17న స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని పీడీ, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. మండల సాయి క్రీడా పోటీలు, సెలక్షన్ ఈనెల 17 న నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు. కన్వీనర్ కే జ్యోతి పీడీ పీఈటీ లు తిరుపతి. భారతి. జితేందర్. వెంకటేష్ భాస్కర్.పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో ఒంటెద్దు నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు



**హుజూర్ నగర్ సెప్టెంబర్ 16 ( నినాదం ):** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ ఒంటెద్దు నరసింహారెడ్డి జన్మదినం పురస్కరించుకొని మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుగూలోతు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఒంటెద్దు నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుగూలోతు కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఒంటెద్దు నరసింహారెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ కి దిశానిర్దేశం చేస్తూ కార్యకర్తలు అందరినీ సమన్వయం చేస్తూ, రాష్ట్రస్థాయిలో పాలకవర్గాలకు తన వాక్చాతుర్యంతో ముచ్చమటలు పట్టిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, గరిడేపల్లి మండల మాజీ వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ పిఎసియస్ చైర్మన్ వీరం రెడ్డి శంబి రెడ్డి , మాజీ సర్పంచులు గాలి రామకృష్ణ, నల్లపాటి భాస్కర్, మాజీ ఎంపిటిసి కడియం నలిని వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చామకూరి అంజి, మండల నాయకులు పెండెం వెంకటరాములు గౌడ్,బేక్కం విజయ్, షేక్ రాజ్ మహ్మద్, మండల సోషల్ మీడియా నాయకులు రేవూరి వీరస్వామి,పెండేం సుందరయ్య మరియు పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దకోడూరు గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహణ




**సిద్దిపేట (నినాదం ):**ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ సిద్దిపేట వారి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 5 తరుపున పెద్ద కోడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన క్యాంపు మంగళవారం 5 వ రోజుకు చేరుకుంది. గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే గ్రామ సచివాలయ సిబ్బంది సహాయంతో గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ, ఇండ్లలో ఉన్న పాత కూలర్లు, టైర్లు, పగిలిన కుండీలు వంటి మొదలైన వాటిలో నిండి ఉన్న వర్షపు నీరుని తొలగించి వాటిని డంపు యార్డుకు చేర్చడం , మరియు ప్రజలకు వీటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో డ్రై డే నిర్వహించారు. అదేవిధంగా పెద్దకోడూరు గ్రామంలోని డంపు యార్డు కు వెళ్లి ఘన వ్యర్థ నిర్వహణ వ్యవస్థను , గ్రామపంచాయతీ సెక్రటరీ రాజు నుండి సమాచారాన్ని సేకరించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 5 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

## గుండెపోటుతో ఆర్టీసీ కండక్టర్ మృతి



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** నారాయణఖేడ్ నియోజకవర్గం దామరగిద్ద గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ దార్కు పండరి (40) మంగళవారం విధులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందగా, డిపోలో విషాదఛాయలు అలుముకున్నాయి. కండక్టర్ మృతి పట్ల తోటి ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాదులోని మియాపూర్ 2 ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న ఆయన, విధుల సమయంలోనే అకస్మాత్తుగా గుండెపోటుకు గురై కుప్పకూలారు. కళ్ళముందే మృత్యువాత పడటం చూసి సీనియర్ ఉద్యోగులు కన్నీరు పెట్టుకున్నారు. సహోద్యోగులు, గ్రామస్తులు పండరి మృతికి సంతాపం తెలిపారు.

## బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం కో ఆర్డినేటర్‌గా డాక్టర్ ఎదులాపురం తిరుపతి



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 16 (నినాదం):** బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సదస్సు సందర్భంగా డాక్టర్ ఎదులాపురం తిరుపతి ని ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ గా చైర్మన్ అయిన టీ చిరంజీవులు నియామకం చేయడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ ఎదులాపురం తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ సంవత్సరం జనవరిలో రిజిస్ట్రేషన్ అయి బీసీల కోసం సమర్థవంతంగా, సరైన అవగాహనతో నికార్సయిన వాదన పటిమతో ఉద్యమాన్ని నడుపుతున్న టీ చిరంజీవులు నాయకత్వంలో పనిచేస్తున్న బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ గా నా పైన నమ్మకంతో నియామకం చేయించినందుకు, చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె వీరస్వామి కి ధన్యవాదములు తెలియ చేసారు. అలాగే బీసీ మేధావుల వేదిక ఆశయాల కనుగుణంగా పనిచేస్తూ చిరంజీవులు నాయకత్వంలో బీసీ లకు చెందిన అన్ని రకాల హక్కుల కోసం పూర్తిగా నిబద్ధత కలిగిన కార్యకర్తగా నా వంతు కృషి చేస్తానని హుస్నాబాద్ డివిజన్ లో బీసీ లను ఐక్యం చేయడంలో తనవంతు పాత్రను నిర్వర్తిస్తానని రాజ్యాధికారం కోసం అందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తానని పేర్కొన్నారు.

## నేటి నుంచి స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్'ప్రారంభం



**చేవెళ్ళ సెప్టెంబర్ 16( నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని పకడ్బందిగా అమలు చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి ఆదేశానుసారం జిల్లా అడ్మినిస్ట్రేషన్ అధికారి మహమ్మద్ షఫీయుద్దీన్, జిల్లా ఉపవైద్యాధికారి నాగేంద్రబాబు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించే కెజీఆర్ గార్డెన్ ను మంగళవారం పరిశీలించారు. స్వాస్థ్ నారీ,సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం చేవెళ్ల కేజీ ఆర్ గార్డెన్లో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం తెలిపారు. కావున బిజెపి శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## వేప నూనెతో గుడ్డు దశలోనే అరికట్టవచ్చు

### పత్తి వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ



**మునుగోడు,సెప్టెంబర్16 (నినాదం):** మునుగోడు మండల%శీ% పరిధిలోని పలివెల రైతుల యొక్క పత్తి, వరి పంటలు సందర్శించిన మునుగోడు మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ అనంతరం వారు మాట్లాడుతూ, ప్రత్తిలో తామర పురుగు. ఎర్ర, నల్ల,పచ్చ దోమ, రసం పీల్చే పురుగులు మరియు కాయ కుళ్ళు తెగులు ను గమనించి, వాటి నివారణ కొరకు ఇథియాన్ 40%ం సైపర్మెత్రిన్ 5% మందు ఏ 2.5 మి.లీ.లు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి మరియు వేప నూనె 1500 పి పి యం ఏ 5 మి.లీ. లు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోమని సూచించారు. వేప నూనెతో పురుగుల జీవిత చక్రము గుడ్డు దశలోనే అరికట్ట వచ్చని తెలిపారు. అలాగే వరి పంటలో ఆకు ముడతను గమనించి రైతులు తీసుకోవాల్సిన తగు నివారణ చర్యల గురించి వారికి వివరించారు. పురుగు మందుల ను ఎప్పుడూ కూడా మోతాదు కు మించి వాడకూడదని మరియు ఇతర బయోలతో కలిపి వాడకూడదని, వాడితే పంటల పై ప్రభావం పడుతుందని పురుగు మందులు పిచికారీ చేసినపుడు రైతులు ముఖానికి , చేతులకు కవర్ చేసి పిచికారీ చేయాలి అని తెలిపారు. కార్యక్రమంలో, వారితో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి కె. నిఖిల్ కుమార్, రైతులు గోసుకొండ మల్లేష్, మాదగోని లింగయ్య, గోసుకొండ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానం రాష్ట్రంలో అమలు చేయొద్దు

### అంగన్వాడీలపై లాఠీచార్జీ చేయడం అమానుషం... 25న చలో సెక్రటేరియట్..

### తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి. శోభారాణి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్16,(నినాదం):** నూతన విద్యా విధానం (ఎస్ఈపీ-2020)ని రాష్ట్రంలో అమలు చేయొద్దనీ, అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు చేపట్టిన నిరసనలపై పోలీసులు లాఠీచార్జీ చేసి, అరెస్టులు చేయడాన్ని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. మంగళవారం మల్లాపూర్ బీఆర్ అంబేద్కర్ భవన్ ముందు అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి.శోభారాణి మాట్లాడుతూ, కొడంగల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి వద్ద నిరసన తెలిపేందుకు వెళ్తున్న అంగన్వాడీ టీచర్లు, సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు జయలక్ష్మి పై పోలీసులు లాఠీచార్జీ చేయడం తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా విధానం (ఎస్ఈపీ-2020) వల్ల ఐసీడీఎస్ తో పాటు విద్యా వ్యవస్థకు ప్రమాదకరమని, దీనిని అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం పూనుకోవడం ఆందోళనకరమని విమర్శించారు. దీని వల్ల పేద ప్రజలతో పాటు అంగన్వాడీ వర్కర్లకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంతోపాటు పని భారం తగ్గించాలని, నూతన విద్యా విధానం రాష్ట్రంలో అమలు చేయరాదని బి.శోభారాణి డిమాండ్ చేశారు. రాబోయే 25న నిర్వహించే చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## పాఠశాలలో క్షుద్ర పూజలు కలకలం



దమ్మపేట, సెప్టెంబర్ 16(నినాదం) మండల పరిధిలోని గణేష్ పాడు ప్రైమరీ స్కూల్లో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. రోజు లాగే మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు పాఠశాల వరండాలో ముగ్గులు వేసి క్షుద్ర పూజలు చేసిన దృశ్యాన్ని గమనించి భయాందోళనతో తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అయితే గత రెండు రోజులుగా గుర్తుతెలియని వ్యక్తులు యధావిధిగా క్షుద్ర పూజలు చేస్తున్నారని స్థానికులు వినికిడి భయాందోళనలో తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పై అధికారులకు సమాచారం అందజేశారు.


## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం


### విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు జే రామచంద్రారెడ్డి

**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 16 (నినాదం) :** సుశీల నేత్రాలయ హైదరాబాద్ వారిచే నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జే రామచంద్రారెడ్డి తెలిపారు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తుల సంఘ భవనం లో' సుశీల నేత్రాలయ హైదరాబాద్ వారి సహకారంతో బుధవారం ఉదయం 10:00 నుండి సాయంత్రం 3.00 గంటల వరకు ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారని ఇట్టి శిబిరంలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (%జుూ%) క్రింద రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్ అయిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ఈ హెచ్ ఎస్ స్కీం క్రింద ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నారని . ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జే. రామచంద్ర రెడ్డి కోరారు.

## ఘనంగా నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం

### ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు చిటి శ్రీనివాస్ రావు




**మల్లాపూర్, సెప్టెంబర్ 16 (నినాదం):** మల్లాపూర్ మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షుడు గుగ్గిళ్ళ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు చిటి శ్రీనివాస్, మల్లాపూర్ ఎమ్మార్వో రమేష్ గౌడ్, ఎంపీడీవో శశికుమార్ రెడ్డి, ఎంఇఓ దామోదర్ రెడ్డి, ఎంపిఓ జగదీష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిటీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రజల సమస్యలు వెలికితీయడం లో పాత్రికేయుల పాత్ర కీలకమని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధి గా ఉంటు ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉప అధ్యక్షుడు మల్లేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఈసి మెంబర్ రాజేష్, కార్యవర్గ సభ్యులు అశోక్ రెడ్డి, బద్దం రాంచందర్ రెడ్డి, వాసం మధుకర్, అధికారులు, ఆయా పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీని ఆకస్మిక తనిఖీ చేసిన డిపిఓ వెంకయ్య



మునుగోడు సెప్టెంబర్ 16 (నినాదం) మునుగోడు నియోజకవర్గం,గట్టుప్పల మండలం. అంతంపేట గ్రామంలోని ,గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిపిఓ వెంకయ్య.. అనంతరం వారు రికార్డులు పరిశీలించగా, అవి సరిగా లేకపోవడంతో, పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## అంగన్వాడీ టీచర్లకు అవగాహన సదస్సు



**మిర్యాలగూడ సెప్టెంబర్ 16( నినాదం):** మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో సీడీపీఓ మమత పర్యవేక్షణ లో అంగన్వాడీ టీచర్లకు పోషన్ భీ – పడాయి భీ కార్యక్రమం కింద 3రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా పోషన్ భీ – పడాయి భీ కార్యక్రమం అర్బన్ టీచర్స్ ఒక బ్యాచ్ గాను, రూరల్ టీచర్స్ ఒక బ్యాచ్ గానూ, మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మమత సూపర్వైజర్లు షెడ్యూల్ ప్రకారం ఈరోజు 3 నుండి 6 సంవత్సరాల ప్రీ స్కూల్ పిల్లల పూర్వ ప్రాథమిక విద్య గురించి అంగన్వాడీ టీచర్స్‌కు ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించారు .కార్యక్రమంలో సూపర్వైజర్లు రాధిక, వాణి, లీలాకుమారి, నజీమాబేగం, నాగమణి, పద్మ, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

# జనాభాలో అత్యధికం ప్రాతినిధ్యంలో అత్యల్పం

నాడు రాజరికం..
నేడు పేదరికం ఒకప్పుడు రాజ్యాధిపతులు..!
ఇప్పుడు రాజ్యాధికారానికి ఆమడ దూరం...!
రాష్ట్రంలో ముదిరాజుల జనాభా 35 లక్షలపైనే..!
కానీ, అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్య నామమాత్రమే..!
జనాభా నిష్పత్తి ప్రకారం ముదిరాజులకు దక్కాల్సిన
కనీస శాసనసభ స్థానాల సంఖ్య 12..!
దక్కుతున్నవి మాత్రం ఒకటి లేదా రెండు సీట్లే...!
ముదిరాజ్లకు ధోకా చేసిన ప్రధాన పార్టీలు..!
కొత్త బీసీ పార్టీలపైనే ముదిరాజుల ఆశలు..!
బీసీలలో అత్యధిక జనాభా ముదిరాజులదే



**పాలేరు, సెప్టెంబర్ 16(నినాదం):** తెలంగాణలోని అనేక నియోజకవర్గాల్లో ముదిరాజులది అప్పర్ హ్యాండ్.ఒకప్పుడు ముత్తరాసీలు రాజులుగా రారా జులుగా. సామంతరాజులుగా వెలుగొందారు.కానీ, ఇప్పుడు స్వరాష్ట్రంలో వారి పరిస్థితి పరిస్థితి అత్యంత దుర్భరంగా సాగుతోంది. రాష్ట్ర జనాభాలో 10-15 శాతమున్న ముత్తరాసీలు... రాజ్యాధికారంలో మాత్రం వారికి సముచిత ప్రాధాన్యం దక్కకపోవడం శోచనీయం. తెలంగాణలోని అనేక అసెంబ్లీ సెగ్మెంట్లలో ముదిరాజులు అధిక సంఖ్యలో ఉన్నారు.అనేక నియోజకవర్గాల్లో 50 వేల నుంచి లక్ష వరకు వీరి జనాభానే.జనాభా దామాషా,ప్రకారం చూసుకుంటే మొత్తం రాష్ట్ర శాసన సభలో ముదిరాజు ఎమ్మెల్యేలు 12-15 వరకు ఉండాలి.కానీ,చట్ట సభల్లో వీరి ప్రాధాన్యం కేవలం ఒక్కరు లేదా ఇద్దరికే పరిమితమవుతోంది. ఫలితంగా రాష్ట్ర జనాభాలో ముత్తరాసీలు అత్యధిక ఓటర్లుగా ఉన్నప్పటికీ... రాజ్యాధికారం,ప్రభుత్వ పాలనా యంత్రాంగంలో మాత్రం ఈ కమ్యూనిటీ పాత్ర తక్కువే. ప్రస్తుతం ఎవరు అవునన్న. కాదన్న.రాష్ట్రంలో రెడ్ల పాలన నడుస్తోంది.అయితే ముత్రాసల జనాభాతో పోల్చినప్పుడు తెలంగాణలో రెడ్ల పాపులేషన్ సగం కూడా ఉండదనేది అంచనా. అయితే ముత్తరాసీల కన్న తక్కువ జనాభా కల్గిన. జనాభాలో అత్యధికం ప్రాతినిధ్యంలో అత్యల్పం,రెడ్లు రాష్ట్ర మంత్రి వర్గం, నామినేటెడ్ పదవుల్లో తిష్టవేయగా.ముదిరాజులకు,మాత్రం ప్రభుత్వ,పరిపాలన పరమైన అంశాల్లో భాగస్వామ్యం,లేకపోవడం,బాధాకరం.తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాల్లో ముదిరాజుల,త్యాగాలు, మరవలేనివి.తొలిమలి దశ ఉద్యమాల్లో కలిపి ముదిరాజులు 81 మంది వరకు అమరులై ఉంటారనేది ఒక అంచనా. ప్రతీ పోరాటంలో ముదిరాజుల పాత్ర మరవలేనిది.కానీ, ఇప్పటి వరకు ఉమ్మడి ఏపీ, తెలంగాణలో 16 సార్లు శాసనసభకు ఎన్నికలు జరిగితే 15నియోజకవర్గాల నుంచి కేవలం,18 మంది ముదిరాజ్ అభ్యర్థులు మాత్రమే ఎమ్మెల్యేలుగా ఎన్నిక కావడం అత్యంత శోచనీయం.వాస్తవానికి ముదిరాజుల జనాభా దామాషా ప్రకారం,ప్రతీ టర్మ్ అసెంబ్లీకి కనీసం 8 నుంచి 10 మంది వెళ్లాల్సింది.ఈ లెక్కన ఇప్పటి వరకు 194 మంది వరకు ముత్తరాసీ బిడ్డలు శాసన సభ్యులు అవ్వాల్సింది. కానీ,తెలంగాణలోని అగ్రవర్ణాల ఆధిపత్యం ముందు ముత్తరాసీలు రాజకీయంగా అంతగా రాణించలేని పరిస్థితులు నెలకొ న్నాయి.ముత్తరాసీల జనాభా రాష్ట్రంలో 35 లక్షలపైగానే ఉన్నప్పటికీ. రాజ్యాధికారంలో మాత్రం సరియగు స్థానం లేక దుర్భర జీవితాలను గడుపుతున్నారు.అంతేకాక చాన్నాళ్ల పాటు ముదిరాజులకు సరైన కుల వృత్తే లేకపోవడం వల్ల వారు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.కానీ, ఇప్పుడిప్పుడే ముది రాజులు సహకార సంఘాల్లో అధిక సంఖ్యలో సభ్యులుగా చేరుతున్నారు. తద్వారా క్రమంగా ఆర్థిక పరిపుష్టిని సాధించి,రాజకీయంగా కూడా బలీయమైన శక్తిగా ఎదిగే దిశగా అడుగులు వేస్తున్నారు.ఇక ఇన్నాళ్లు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ముత్తరాసీలను ఓటర్లుగానే చూశాయి.అన్ని పార్టీలు ఈ వర్గాన్ని పొలిటికల్గా వాడుకొని వదిలేశాయి. అందువల్లే ముత్తరాసీలకు ఆయా పార్టీలపై,నమ్మకం పూర్తిగా సన్నగిల్లింది.ఆ పార్టీలు కేవలం అగ్రవర్ణాల కబంధ హస్తాల్లో చిక్కు కున్నాయనే భావనకు ముదిరాజులొచ్చే శారు.ఈ నేపథ్యంలోనే ముదిరాజులను ఆదరించే. అక్కున చేర్చుకునే బీసీ పార్టీల వైపు ముత్తరాసి బిడ్డలు గంపెడాశలతో ఎదురు చూస్తున్నారు.

# ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో అక్షరాస్యత అవగాహన కార్యక్రమం




**కరీంనగర్ సెప్టెంబర్ 16(నినాదం) :** కరీంనగర్ జిల్లా చేగుర్తి ప్రాథమిక పాఠశాల లో అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఎన్,ఎస్,ఎస్ ఆధ్వర్యంలో చేపట్టారు అక్షరాస్యత వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు తెలిపిన ఎన్ ఎస్ ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ సాతూరి అరవింద్ , ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్య, ఉపాధి, ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరుస్తాయని సమాజంలో గౌరవాన్ని పెంచుతుందని అన్నారు. విద్య ద్వారా మెరుగైన ఆరోగ్యం మనిషి యొక్క జీవన శైలిని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్య వ్యక్తిగత ఆర్థిక స్థిరత్వం తో పాటు సమాజానికి ఉపయోగపడే నైపుణ్యతను నేర్పణంలో ఉపయోగపడుతుందని అన్నారు. తద్వారా విద్యార్థులు సమాజాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి విద్య తోడ్పడుతుందని ప్రతి ఒక్కరు విద్య వైపు ప్రయాణించి సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లెక్చలర్లు ఎం రాజ్ కుమార్, బి శ్రీనివాస్, చేరాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటుకు సహకరించండి

ప్రణవ్ బాబుకు వినతి పత్రం అందజేసిన న్యాయవాదులు
కోర్టు ఏర్పాటుకు తప్పకుండా సహకరిస్తా
న్యాయవాదులకు హామీ ఇచ్చిన ప్రణవ్



**జమ్మికుంట, సెప్టెంబర్ 16 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలో ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టుతోపాటు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం జమ్మికుంట ,వీణవంక ఇల్లందకుంట మండల కేంద్రాలకు చెందిన న్యాయవాదులు కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రణవ్ బాబు ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ న్యాయవాదుల కోరిక మేరకు అదే విధంగా మూడు మండలాల ప్రజల సౌకర్యార్థం జమ్మికుంటలో కోర్టు వచ్చే విధంగా ప్రయత్నం చేయడంతో పాటు ప్రభుత్వ పెద్దల దృష్టికి ఈ విషయాన్ని తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ములుగురి సదయ్య ,ఏబుషి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు ,నక్క సత్యనారాయణ, హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నూతన శ్రీనివాస్, కనకం తిరుపతి ,ముంజాల విజయ్, పింగిలి రమేష్ ,సుకన్య, శ్రీరామ్, శిరీష ,అబ్బర వేణి రాజు, గూడెపు వంశీకృష్ణ, అప్పని రాజు ,పిట్టల రాజేష్ మోర్ కళ్యాణ్ ,గుండా వరప్రసాద్ ,నవీన్ కుమార్, మారేపల్లి శ్రీధర్, దూడపాక శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ పరిధిలో మారానున్న రహదారుల ముఖచిత్రం

ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న
రహదారుల విస్తరణ నేరవేర్చినందుకు
ప్రధాని మోదీకి, కేంద్ర మంత్రి
సంజయ్కి పార్లమెంట్
ప్రజల పక్షాన ధన్యవాదములు
మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, సెప్టెంబర్ 16(నినాదం) :** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నుండి వందల కోట్ల రూపాయల నిధులు తీస్కరావడం జరుగుతుందని బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో మంగళవారం రోజు ఓ ప్రకటనలో మాట్లాడుతూ,వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజలకు ఎన్నో రకాలుగా మౌలిక సదుపాయాలు సమకూర్చుతుందని తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం తో పాటు కరీంనగర్ కు పెద్దపీట వేస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో సిఆర్ఐఎఫ్ స్కీం కింద కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏకంగా 150 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా ప్రజలు ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న మానేరు పరివాహక ప్రాంతంలో గల బావుపేట్ టూ పొత్తూర్ వంతెన నిర్మాణం, రహదారికి 75 కోట్లు, చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ వరకు రహదారి నిర్మాణం కోసం 50 కోట్ల రూపాయలు, అదేవిధంగా వేములవాడ నుండి సిరికొండ మీదుగా నిజామాబాద్ రోడ్డుకు కలిపేలా రహదారి నిర్మాణం కు మరో 25 కోట్ల రూపాయలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విడుదల చేయించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఈ మూడు రహదారులను విస్తరించి అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చొరవ చూపించి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి కరీంనగర్ నియోజకవర్గ ప్రజల పక్షాణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండా కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వం నుండి వందల కోట్లు నిధులు తీస్కొచ్చి ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలు అవసరాలను తీరుస్తున్న గొప్ప నాయకులని కొనియాడారు. నగర ప్రజల త్రాగు నీటి అవసరాలను తీర్చేందుకు అమృత్ 1,2 కింద పెద్ద ఎత్తున నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. మరో వైపు నగరంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం కొసం కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయించి ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయించడం. రహదారులు, వంతెనల నిర్మాణాల కోసం కూడ వందల కోట్లను తీస్కొచ్చి పార్లమెంటు నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న గొప్ప నాయకులని అన్నారు. ఇలా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున వందల కోట్లను విడుదల చేయిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రజల పక్షాణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం విడుదల చేయించిన 150 కోట్ల నిధులతో చేపట్టబోయే మూడు రహదారుల విస్తరణ మార్గం పూర్తైతే కరీంనగర్ ప్రజలు ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న చిరకాల వాంఛ నేరవేరబోతుందని అన్నారు. అందుకు ఎంతగానో కృషి చేస్తున్న నాయకులు బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

# గౌరవెల్లి కుడి కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తాం

హనుమకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్
నిర్వాసితులతో సమావేశమైన రెవెన్యూ
ఇరిగేషన్ అధికారులు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 16 (నినాదం) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని తహసిల్దార్ కార్యాలయంలో భీమదేవరపల్లి తహసిల్దార్ రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ కొరకు భూ నిర్వాసిక రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఇరిగేషన్ డి ఈ, ఏఈలు హాజరయ్యారు. మంగళవారం జరిగిన సమావేశంలో మల్లారం ముస్తఫాపూర్ ముత్తారం రైతులతో సమావేశమై, భూ నిర్వాసిత రైతులకు ఎకరాకు 18 లక్షలు గా ప్రభుత్వం పరిహారం ఇచ్చేందుకు నిర్ణయించినట్లు రైతులకు తెలిపారు. రైతులు తమకున్న కొద్దిపాటి భూమిలో నుండి కాలువ పోతుందని తమకు పరిహారం 30 లక్షలు గా ఇవ్వాలని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ తో అన్నారు. ముత్తారం ముస్తఫాపూర్ మల్లారం గ్రామాలలో కలిపి సుమారుగా 60 ఎకరాల భూమి లో కాలువ వస్తున్నట్టు తెలిపారు. బుధవారం రోజు ముల్కనూర్ కొత్తకొండ గ్రామాల భూ నిర్వాసిత రైతులతో సమావేశం ఉండనుంది.

# గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలి

సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్. రాజు ఎం చంద్రమోహన్




**చేవెళ్ళ సెప్టెంబర్ 16(నినాదం):** గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు , కార్యదర్శులు రాజు, చంద్రమోహన్ అన్నారు.చేవెళ్ళ నియోజవర్గం షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ పీఎస్ఆర్ గార్డెన్లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్మికుల 5వ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ రాజు ఏం చంద్రమోహన్ హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుందని వారి శ్రమకు తగ్గిన వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు ప్రజల ప్రాణాలు రక్షించడం కోసం గ్రామపంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారని ఫలితంగా అనేకమంది ఆరోగ్యాల పాలై చనిపోయిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు వెంటనే కార్మికులకు ప్రమాద బీమా ఈఎస్ఐపిఎఫ్ కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు 26,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం నూతన గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్ రాజు ప్రధాన కార్యదర్శిగా గ్యార పాండు కోశాధికారిగా కృష్ణ ఉపాధ్యక్షులుగా అల్లి దేవేందర్ దేవదాస్ బేగరి యాదమ్మ నరసింహ రామచంద్రయ్య రామచంద్రయ్య సహాయ కార్యదర్శులుగా జంగయ్య సత్తయ్య సరిత లక్ష్మణ్ నాయక్ 27 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ షాబాద్ మండల అధ్యక్షులు భర్త సత్తయ్య,కార్యదర్శి సిహెచ్ భీమయ్య, ఉపాధ్యక్షులు అర్జున్, చేవెళ్ల మండల అధ్యక్షులు కోనపురం నరసింహ, కార్యదర్శి సిహెచ్ మల్లయ్య,శంకర్పల్లి మండల కార్యదర్శి నరసన్నల సుజాత, మొయినాబాద్ మండల నాయకులు పాండు,రంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాల కార్మికులు చేవెళ్ల డివిజన్లోని నాలుగు మండలాల కార్మికులు పాల్గొన్నారు.

# వైద్య విద్య సీటు సాధించిన రైతు బిడ్డ




**సిద్దిపేట (నంగునూరు) నినాదం:** పేపర్ బాయ్ గా పని చేసి చదువుకున్న కుర్రాడు వైద్య విద్యలో సీటు సాధించాడు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని మగ్దూంపూర్ గ్రామానికి చెందిన బస్వరాజు అరవింద్ నీట్ లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ కోర్సు ప్రవేశాలకు సంబంధించిన తుది జాబితాలో అర్హత సాధించాడు. కష్టపడి చదివి తన కలని నిజం చేసుకున్నాడు. పేదరికం, కష్టాలు తన లక్ష్యానికి అడ్డు కాదని నిరూపించాడు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే చదివి వైద్య విద్య ప్రవేశ పరీక్ష నీట్ లో ఎంబీబీఎస్ సీటు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అరవింద్ పదవ తరగతిని అక్కెనపల్లి మోడల్ స్కూల్లో చదివి 9.3 జీపీఏతో ఉత్తీర్ణత సాధించాడు. సిద్దిపేటలోని మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్మీడియట్లో 970 మార్కులతో కాలేజీలో రెండో ర్యాంక్ సాధించాడు. చిన్నతనం నుంచి డాక్టర్ కావాలనే లక్ష్యంతో పట్టుదలతో చదివాడు. రోజువారీ దినపత్రికలు గ్రామంలో వేస్తూ.. కుటుంబానికి చేదోడుగా నిలిచాడు. కష్టపడి చదివి నీట్ పరీక్షలో అర్హత సాధించి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సంపాదించాడు. మగ్దూంపూర్ గ్రామం నుంచి డాక్టర్ కాబోతున్న మొదటి వ్యక్తి అరవింద్ కావడం విశేషం. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ, తాను డాక్టర్ అయ్యాక పేదలకు వైద్యం అందించి సేవ చేస్తానని తెలిపాడు. అరవింద్ విజయం పట్ల అతని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు

రాజేశ్వరరావు విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన ప్రణవ్
తాత ఆశయాలను కొనసాగిస్తా.. ప్రణవ్



**జమ్మికుంట, సెప్టెంబర్ 16 (నినాదం) :** హుజురాబాద్ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా త్రాగునీటికి,విద్య పరంగా అనేక సేవలు సీనియర్ నాయకులు సింగాపురం రాజేశ్వర్ రావు అందజేశారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.సైదాపూర్ క్రాస్ రోడ్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జయంతి సందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు,అభిమానులను ఆప్యాయంగా పలకరించారు ప్రణవ్.ఈ సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.తాత ఆశయాలను కొనసాగిస్తూ,విద్య ఉద్యోగ కల్పనలో మొదటి స్థానంలో ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు. హుజురాబాద్ మండలంలోని సింగాపురం గ్రామంలో జన్మించిన రాజేశ్వరరావు అంచలంచలుగా ఎదుగుతూ ఢిల్లీ నాయకుడిగా పేరు పొందాడని ఎంతోమందికి రాజకీయ భవిష్యత్తును కల్పించిన గొప్ప నాయకుడు సింగాపురం రాజేశ్వరరావు అని కొనియాడారు. భవిష్యత్తులో తాత ఆశయాలను కొనసాగిస్తూ ఆయన అడుగుజాడల్లో నడుస్తానని నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేసే రాజేశ్వరరావు వారసుడిగా ఆయన పేరును నిలబెడతానని యువనేత ప్రణవ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ జమ్మికుంట ఇల్లంతకుంట వీణవంక కమలాపూర్ మండలాల నుండి భారీగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళా నేతలు ఎన్ ఎస్ యు ఐ నాయకులు యూత్ కాంగ్రెస్ నేతలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 16 సెప్టెంబర్ 2025


## అక్రమ అరెస్టులను ఖండించిన బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుశెట్టి విద్యాసాగర్



**చెన్నూరు సెప్టెంబర్ 16(నినాదం) :** కోటపల్లి మండలంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన కోటపల్లి పోలీసులు అనంతరం బిఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరుశెట్టి విద్యాసాగర్ మాట్లాడుతూ రైతులు యూరియా కోసం గగ్గోలు పెడుతుంటే దీన్ని పట్టించుకోకుండా చెన్నూర్ నియోజకవర్గంలో అభివృద్ధిని అటు కెక్కించ్చి ప్రజా పాలన పేరిట ప్రతీకరణ పాలన చేయడం జరుగుతుందాని ఆరోపించారు అభివృద్ధిని మర్చిపోయి నియోజకవర్గ రైతులు అందరు అవస్థలు పడుతుంటే ఈ అవస్థలు మీకు కనబడట్లేదా దీన్ని వదిలిపెట్టి బీఆర్ఎస్ నాయకులను పోలీస్ స్టేషన్లోలకు తరలించి అక్రమ కేసులు పెట్టించడం ఎంతవరకు సభవని అడుగుతున్నాం అని అన్నారు వందల కోట్లతోటి చెన్నూరు నియోజకవర్గం ను అభివృద్ధి చేసిన బాల్క సుమన్ మొదటిసారిగా చెన్నూరు కు వచ్చిన సందర్భంగా ఆ మీటింగ్ ను చూసి తట్టుకోలేక ఈరోజు బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం జరుగుతుందనీ ఇట్లాంటి అక్రమ కేసులు ఎన్ని పెట్టినా కూడా భయపడేది లేదని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గజ్జల చందు మరియు యూత్ నాయకులు అనిల్ నూతన్ బాబు నాయక్ రాజకుమార్ యాదవ్,రాజేష్, మాంతయ్య రవికుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కస్తూర్బా పాఠశాలలో మెనూ భేష్



చింతపల్లి, సెప్టెంబర్ 16 (నినాదం) మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు అందించడం పట్ల తాసిల్దార్ కొండగడప రమాకాంత్ శర్మ అభినందించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను మంగళవారం మధ్యాహ్నం భోజన సమయంలో ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వంటగది పరిశీలించి శుభ్రతగా ఉందని కితాబునిచ్చారు. వంట చేసే సమయంలో శుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆయ న సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి సమస్యలు ఏమైనా ఉంటే చెప్పాలని కోరగా తమకు ఎలాంటి సమస్యలు లేవని మెనూ ప్రకారం భోజనం అందుతుందని విద్యార్థులు తెలియజేయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం అక్కడే చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ. వాసవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి. సునీత, స్థానిక జిపిఓ నాగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళి

### -సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు తరలి వెళ్లిన నాయకులు



**కోదాడ, సెప్టెంబర్ 16 (నినాదం):** తెలంగాణ విమోచన దినోత్సవం వారోత్సవాలలో భాగంగా మంగళవారం అనంత గిరి మండలంలోని గ్రామాలలో సిపిఐ పార్టీ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రం, శాంతి నగర్ గ్రామంలో సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు బద్ధం కృష్ణారెడ్డి పార్టీ జెండాను ఎగరవేసి మాట్లాడారు...1947 లో భారత దేశానికి స్వాతంత్రం వచ్చినా కూడా హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజం సర్కారు చేతుల్లో బందీ అయి ఉందని, హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే ఏకైక మార్గమని కమ్యూనిస్టులు పోరాటాలు సాగించారన్నారు. వారి ఆశయ సాధనకై కృషి చేస్తామన్నారు. అనంతరం కోదాడ పట్టణంలోని మేళచెరువు కాశీనాథ్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్కరణ సభకు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రవి , వివిధ గ్రామ శాఖల కార్యదర్శిలు, గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**చింతపల్లి, సెప్టెంబర్ 16( నినాదం)** పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా పరిషత్ సి ఇ ఓ. శ్రీనివాసరావు ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళ వారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉపాధి హామీ పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులపై వచ్చిన అభియోగాలకు సంబంధిత ఉద్యోగులు వివరణలు అందజేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన వింజమూరు గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ. శంకర్ నాయక్, ఎంపీడీవో సుజాత, ఎంపీ ఓ. ప్రశాంత్ శ్రీధర్, పి ఆర్ ఏ ఈ వినయ్ కుమార్, గ్రామ కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు...



**కోదాడ, సెప్టెంబర్ 16 (నినాదం):** ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని అనంతగిరి ఎంపీడీవో హరిసింగ్ నాయక్, ఎంఈఓ తల్లాడ శ్రీనివాస రావు లు అన్నారు. మంగళవారం అనంతగిరి మండలపరిషత్ కార్యాలయంలో బివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేసి మాట్లాడారు.అవార్డులు పొందిన ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా పనిచేయాలన్నారు.ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలన్నారు.ఏ వృత్తిలో లేని ఉన్నతమైన సాంప్రదాయం ఉపాధ్యాయ వృత్తిలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బి.వి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బుర్ర పుల్లారెడ్డి, గొండ్రియల సహకార సంఘం సొసైటీ చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి, ముత్తినేని కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీవిత రక్షణ కోసం హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలి

### -ట్రాఫిక్ ఎస్ఐ సురేందర్ బాబు విజ్ఞప్తి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 16 (నినాదం)** విలువైన జీవిత రక్షణ కోసం హెల్మెట్ సీట్ బెల్ట్ ప్రతి ఒక్కరు ధరించాలని వనపర్తి ట్రాఫిక్ ఎస్ఐ సురేందర్ బాబు విజ్ఞప్తి చేశారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని (కో-ఎడ్యుకేషన్) ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సురేందర్ బాబు మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ అవగాహన ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని, రోడ్లపై జరిగే మరణాల సంఖ్యను తగ్గించడంలో ఉపయోగపడుతుందని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చాలా నేరమని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని సూచించారు. ముఖ్యంగా యువత వేగపరిమితి, రాంగ్ రూట్లో పోయి ఎదుటివారి జీవితాన్ని హాని కలిగించే విధంగా ప్రవర్తించకూడదని చెప్పారు.18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, ఇన్సూరెన్స్ లేకపోవడం ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారికి వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తామన్నారు.వనపర్తి టౌన్ ఎస్ఐ శశిధర్ మాట్లాడుతూ రోడ్డుపై ప్రతి ఒక్కరు సురక్షిత ప్రయాణం చేయడమే తమ లక్ష్యం అని చెప్పారు.ప్రజల ప్రాణాలను ప్రమాదాల నుండి సురక్షితంగా ఉంచడంలో హెల్మెట్ ప్రధాన పాత్ర పోషిస్తుందని అట్టి హెల్మెట్ ను సున్నితంగా తిరస్కరించే మనసు ఉండొద్దని పేర్కొన్నారు.పెద్దవాళ్లు ఎట్టి పరిస్థితుల్లో చిన్న పిల్లలకు రోడ్లమీద డ్రైవింగ్ చేసే విధంగా సహకరించకూడదని చెప్పారు.

## చిన్నారులపై నేరాలను అరికట్టడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర






**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 16 (నినాదం)** పోక్సో చట్టంపై విస్తృత అవగాహన కల్పించి సమాజంలో చిన్నారులపై నేరాలను అరికట్టడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సూచన మేరకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ తరపున ఉపాధ్యాయులకు పోక్సో చట్టంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో చిన్నారులపై నేరాలను అరికట్టడంలో అందరి పాత్ర ఉంటుందని, ఉపాధ్యాయుల పాత్ర మరీ ముఖ్యమని అన్నారు.ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలని అన్నారు.అదేవిధంగా ఉపాధ్యాయులు పిల్లలకి థర్డ్ పేరంట్ గా వ్యవహారించాలని, వారిపై ఎల్లప్పుడూ ఒక దృష్టి పెట్టి తప్పుడు మార్గంలో వెళ్లకుండా చర్య తీసుకోవాలన్నారు.బాల్యవివాహాల విషయంలోనూ టీచర్ల బాధ్యత కీలకమని, అలాంటివి దృష్టికి వచ్చినప్పుడు 1098 నెంబర్ కి కాల్ చేయాలని వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. బాల్యవివాహాల విషయంలో 18 ఏళ్లు నిండకుండా వివాహం చేయడం వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు.అదేవిధంగా కట్నం అనేది కూడా నేరమని దీనిని కూడా అరికట్టాలని చెప్పారు.

ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని సూచించారు.పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు, ఇంటిదగ్గర తల్లిదండ్రులు కూడా పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని తెలియజేశారు.సమాజంలో అందరూ కలిసికట్టుగా ఒక అంశాన్ని లేవనెత్తినప్పుడే నేరాలు జరగకుండా నివారించవచ్చని చెప్పారు. ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించి పోక్సో చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలని, చక్కటి వనపర్తి నిర్మాణానికి కృషి చేయాలని తెలియజేశారు.

జిల్లాలో అనేక విషయాల్లో కలెక్టర్ సహకారం పోలీస్ శాఖకు అందుతుందని, ఈ ఏడాది సైబర్ నేరాలను కూడా గణనీయంగా తగ్గించగలిగామని ఎస్పీ తెలిపారు. ఇప్పుడు పోక్సో కేసులను కూడా తగ్గించేందుకు కృషి చేస్తామని తెలిపారు.చిన్నారులపై జరిగే అఘాయిత్యాలపై ప్రతి ఒక్కరూ గలం విప్పాలని చెప్పారు.పోక్సో చట్టం గురించి క్విజ్ నిర్వహించి అందులోని ప్రశ్నల గురించి అందరికీ ఎస్పీ సవివరంగా తెలియజేశారు.చట్టం గురించి ఉపాధ్యాయుల్లో ఉన్న అనుమానాలను ఎస్పీ నివృత్తి చేశారు.ఈ సందర్భంగా పోక్సో చట్టం పై అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కిట్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, డిసిపిఓ రాంబాబు, చైల్డ్ చాప్టర్ ఎన్జీవో సంస్థ అధినేత జాకీర్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## కృష్ణా జలాల పంపిణీలో అధికారుల నిర్లక్ష్యం



**చింతపల్లి, సెప్టెంబర్ 16( నినాదం)** మండల కేంద్రంలో కృష్ణా జలాల పంపిణీలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం ఫ్లోరైడ్ సమస్య నుంచి ప్రజలను రక్షించడానికి మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి కృష్ణా జలాలను అందించింది. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో సుమారుగా 1880 కృష్ణా జలాల నల్లా కనెక్షన్లు ఇచ్చినట్లు తెలుస్తుంది. అయితే మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న కుటుంబాలకు, అదేవిధంగా బీసీ కాలనీలో కొన్ని కుటుంబాలకు గత రెండు నెలలుగా కృష్ణా జలాలు అందకపోవడంతో అనేక ఇక్కట్లకు గురవుతున్నారు. మిషన్ భగీరథ పథకం కింద లబ్ధి పొందుతున్న వారంతా కృష్ణా జలాలను త్రాగునీటి కోసం వాడుకోవడంలో అలవాటుగా మారింది. కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు కృష్ణా జలాలతో దూరమవుతాయని ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా కృష్ణా జలాలు అందకపోవడంతో తాము అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఏర్పడిందని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో కుళాయి రాకపోవడంతో కృష్ణా జలాల కోసం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న నసర్లపల్లి రిజర్వాయర్ వద్ద కృష్ణా జలాలను తీసుకొని రావాల్సి వస్తుందని ఎక్స్ రోడ్డు వాస్తవ్యులు జల్ద రఘు రాములు, కె.రామకృష్ణ, లక్ష్మయ్య, తదితరులు తెలిపారు. కృష్ణా జలాలను అందించాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా గాని ఫలితం లేకపోయిందని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్స్ రోడ్ వద్ద కొన్ని వీధులలో ఒక ఏడాది నుంచి కూడా కృష్ణా జలాలు అందకపోవడం శోచనీయం. మానవ జీవితంలో అత్యంత ప్రధానమైన తాగునీటిని అందించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాలలో త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుందా లేదా, పారిశుద్ధ్య వ్యవస్థ సక్రమంగా జరుగుతుందా లేదా తదితర అంశాలను పర్యవేక్షించే అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే మిషన్ భగీరథ పథకం కింద పంపిణీ చేసే సాగర్ జలాలు కొంతమందికి అందడం, మరి కొంతమందికి అందకపోవడం జరుగుతుంది. ఈ విషయమై అధికారులను ప్రశ్నించగా స్టాండ్ పోస్ట్ ఏర్పాటు వల్ల కొంతమందికి నీరు అందకపోవచ్చని తెలిపారు. కానీ కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి, గత ప్రభుత్వము ఏర్పాటు చేసిన స్టాండ్ పోస్టులలో నీరు అందించే సందర్భంలో తక్కువ సమయములో వేగవంతంగా నీరు రావడానికి కొందరు పైపులైన్లలో అక్రమంగా ఏవేవో మార్పులు చేశారని సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండల స్థాయి అధికారులు,గ్రామపంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కృష్ణా జలాలు కొంతమందికే చేరుతున్నాయని ఎక్స్ రోడ్ వాసులు కొందరు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా సాగర్ జలాల సమస్యను పరిష్కరించాలని కోరగా, గ్రామపంచాయతీలో నిధులు కొరత ఉందని చెప్పడం గమనార్హం. గ్రామపంచాయతీ ప్రజలకు కనీస వసతి కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఎక్స్ రోడ్ వాసులు ఆరోపిస్తున్నారు. ఎక్స్ రోడ్ వద్ద కృష్ణా జలాలను వెంటనే అందించాలని ప్రజలు డిమాండ్ చేశారు. లేనియెడల ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఎల్ఈడీ లైట్స్ అందజేసిన మాజీ సర్పంచ్




**హుజూర్ నగర్ సెప్టెంబర్ 16 ( నినాదం ):** గరిడేపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో మాజీ సర్పంచ్ కుసుమ వెంకటమ్మ శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి పట్ల తన కృతనిశ్చయాన్ని మరోసారి చాటుకున్నారు. పదవులు అవసరం లేకుండానే గ్రామాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో, సొంత ఖర్చుతో 50 ఎల్ఈడీ లైట్లు కొనుగోలు చేసి గ్రామ కార్యదర్శి బాలాజీకి అందజేశారు.తన సర్పంచ్ పదవిలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, చిన్న గ్రామ పంచాయతీ అయినా పంచాయతీ భవనం నిర్మాణం జరిపి గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపించానని తెలిపారు. గ్రామంపై ఉన్న అభిమానంతో ఇప్పుడు ఎల్ఈడీ లైట్లు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం. అచ్చయ్య, జి. జానకిరాములు, జె. బిక్షం, జె. సైదులు, పి. గోపిరెడ్డి, వై. పిచ్చిరెడ్డి, కె. వెంకట్రెడ్డి, టీ. సుధాకర్, కె. సందీప్ రెడ్డి, జి. శ్రీకాంత్, ఎం. ప్రభాకర్ రెడ్డి, వై. రాంరెడ్డి, కె. శ్రీనివాస్ రెడ్డి, వై. సైదిరెడ్డి, వై. రామలక్ష్మయ్య, కె. శ్రీనివాసరెడ్డితో పాటు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## అసంపూర్తి ఉప కోశాధికారి కార్యాలయం



**మిర్యాలగూడ సెప్టెంబర్ 16 (నినాదం):**మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలోని అసంపూర్తి ఉప కోశాధికారి కార్యాలయ భవన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. సుమారు రెండు సంవత్సరాల క్రితం భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. పిల్లర్స్ వరకు నిర్మాణం జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నాలుగు ఉప కోశాధికారి కార్యాలయ భవనాల నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ సుమారు రూ.1.4కోట్లతో పనులు చేపట్టారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో నిర్మాణ పనులు అర్ధాంతరంగా ఆపేశాడు. మిర్యాలగూడ ఉప కోశాధికారి. భవనం శిథిలావస్థకు చేరడం గోడలకు పగుళ్ళు రావడం, కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారి నిర్మాణంలో భవనం కొంత భాగం తొలగించే అవకాశం ఉంది. దీంతో అధికారులు సిబ్బంది జిల్లా అధికారులకు పరిస్థితి వివరించారు. నిర్మాణ పనులు చేపట్టాల్సిందిగా కాంట్రాక్టర్ ను ఆదేశించడంతో మంగళవారం అసంపూర్తి భవనాన్ని సబ్ ట్రెజరీ ఆఫీసర్ ప్రమీల, సీనియర్ అసిస్టెంట్ మెహ్రూన్నిసాలతో కలిసి పరిశీలించారు. త్వరగా పూర్తి చేయాలనీ ఎస్టిఓ, ఎస్ఎలు కోరారు.

## శివన్న గూడెం రిజర్వాయర్ పనుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు సెప్టెంబర్ 16 (నినాదం)**మునుగోడు,నియోజకవర్గంలోని, మర్రిగూడ మండలం. శివన్నగూడ రిజర్వాయర్ పనులపై సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు, రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులతో హైదరాబాదులోని తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. శివన్న గూడెం రిజర్వాయర్ పనులు 80 శాతం పూర్తయినప్పటికీ రిజర్వాయర్ కింద డిస్టిబ్యూషన్ నెట్వర్కు పనులు మొదలు కాలేదని వెంటనే రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ పై సర్వే చేసి డి పి ఆర్ సిద్ధం చేయాలన్నారు.శివన్న గూడెం రిజర్వాయర్ ని నిర్మిస్తున్నప్పటికీ ఆ రిజర్వాయర్ లోకి, ఎక్కడి నుండి నీటిని తరలించాలని ఆలోచన గత ప్రభుత్వం చేయలేదని గుర్తు చేశారు... తాను చొరవ తీసుకొని సంబంధిత మంత్రి, నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారుల తో చర్చించి మహబూబ్ నగర్ జిల్లాలోని ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడ రిజర్వాయర్ కు నీటిని తరలించేలా 1800 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు,తీసుకొచ్చామన్నారు.ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడెం రిజర్వాయర్కు నీటిని తరలించే పాయింట్ వద్ద ఎఫ్ ఎస్ ఎల్ (ఫుల్ సప్లై లెవెల్) పూర్తి సరఫరా స్థాయి) 437.375 గా నిర్ధారించగా.. అక్కడి ఇంజనీర్లు దానిని 440 ఎఫ్ ఎస్ ఎల్ గా ఉండాలని పట్టుబడుతున్నారని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. ఎట్టి పరిస్థితుల్లో 440 ఎఫ్ ఎస్ ఎల్ కి ఒప్పుకునేది లేదని, నిర్ణయించిన 437 ఎఫ్ఎస్ఎల్ నుండే నీటిని తరలించేలా చర్యలు తీసుకువాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే నేను ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు..

## పోషణ్ బి, పడాయి బీ పట్ల అవగాహన



**చింతపల్లి,సెప్టెంబర్ 16(నినాదం)**మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళవారం అంగన్వాడి ఉపాధ్యాయులకు పోషణ్ బి, పడాయి బీ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులలో లోప పోషణ నివారణకు చేపట్టే కార్యక్రమాలపై సమగ్రంగా వివరించారు. అదేవిధంగా ప్రీ స్కూల్ నిర్వహణ, పోషకాహారం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుగుణ, అంజమ్మ,విజయలక్ష్మి, బ్లాక్ కోఆర్డినేటర్ శీను,మండలం లోని 3 సెక్టార్లు, నాంపల్లి మండలంలోని పసునూరు సెక్టార్ కింద ఉన్న అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బెజ్జం సాయి



**మిర్యాలగూడ సెప్టెంబర్17 (నినాదం):** రైతులకు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ అధికారం లేనప్పుడే అన్నం పెట్టిన వ్యక్తి మీలాగా రైతులను మోసం చేసి దోచుకుని తినే గుణం లేదు మా నియోజకవర్గ ప్రజలకు బిఎల్ఆర్ గఅంటే ఏందో ప్రతి ఒక్క రైతుకు తెలుసు కేటీఆర్ మీ లాగా రాజకీయాలలోకి వచ్చి సంపాదించుకోలేదు కష్టపడి సంపాదించుకున్న డబ్బులను మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు కష్టాలలో ఉంటే సేవా కార్యక్రమాల ద్వారా సహాయం చేసిన మాట వాస్తవం . ఆ విషయం మిర్యాలగూడ నియోజకవర్గంలో చిన్నపిల్ల గాడిని అడిగిన చెబుతారు అందుకే మిర్యాలగూడ ప్రజలు దీవించి అంత భారీ మెజార్టీ ఇచ్చారు ఇకపోతే యూరియా విషయంలో గిరిజన బిడ్డ నాగు నాయక్ గన్మెన్ అధికారులకు ఫోన్ చేసిన మాట వాస్తవం అంతేగాని మీరు యూరియాను పక్కదారి పట్టించాడని మాట్లాడుతున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎక్కడ కూడా యూరియా పక్కదారి పట్టలేదు. అన్ని గ్రామాలకు కూడా యూరియాను ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని పంపించారు. గవర్నమెంట్ నిర్ణయించిన ధర కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువ తీసుకోవద్దని ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది.గన్మెన్ నాగు నాయక్ తెలియకుండా అధికారులకు ఫోన్ చేసినందుకు వారి పై అధికారులకు తెలియజేయడం వలన వారిని అటాచ్ చేసుకున్నారు విచారణకు ఆదేశించారు.

## సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ ఉపసంహరించుకోవాలి

### -గిరిజన సంఘాలు ఏకతాటిపైకి రావాలి..
### -19న జరిగే ర్యాలీకు భారీగా తరలి రావాలి
### -గిరిజన సంఘాల నాయకులు పిలుపు



**కోదాడ, సెప్టెంబర్ 16(నినాదం):** లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని బీజేపీ ఎంపీ స్వయంబు రావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోదాడ నియోజకవర్గం గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం లో రౌండ్ టేబుల్ సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 19న జరిగే గిరిజన ర్యాలీకు విద్యార్థులు, గిరిజన నాయకులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. లంబాడీలు అభివృద్ధి చెందారని, బిజెపి ఎంపీ ఈర్ష పడటం సరైనది కాదన్నారు. నేటికీ లంబాడీలల్లో ఉద్యోగం లేక, విద్యా లేక అభివృద్ధికి ఆమడంత దూరంలో ఉన్నారు. రానున్న రోజుల్లో లంబాడీలపై బీజేపీ నాయకులు దుష్ప్రచారం చేయొద్దని వారికి హితవు పలికారు. రిజర్వేషన్ కల్పించింది బిజెపి ఎంపీ స్వయం బాబురావు, ఎమ్మెల్యే వెంకట్రావు లు కాదని,. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించారని, తొలగించమని చెప్పడానికి మీరు ఎవరని వారు ప్రశ్నించారు. ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి భూక్య కోటియా నాయక్ , బాబు నాయక్, రాజు నాయక్, కృష్ణా నాయక్, రవి నాయక్, నాయకులు పాల్గొన్నారు.